# నూతన వధూవరులను ఆశీర్వదించిన కూనంనేని



వివరాలు 7లో....

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 15 అక్టోబరు, 2026 | పేజీలు :08

# పేదలకు మెరుగైన వైద్యం





కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన వైద్యశాలను సందర్శించి ఎక్స్‌రే యూనిట్, ఎం.ఆర్.ఐ. యంత్రం, విద్యుత్ సరఫరా వ్యవస్థ, క్యాజువాలిటీ విభాగం ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎదురవుతున్న సమస్యలపై వైద్యశాల పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఎం.ఆర్.ఐ. యంత్రం నిరంతరాయంగా పనిచేసేందుకు అవసరమైన సామర్థ్యం కలిగిన స్టెబిలైజర్, ఆర్మర్డ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలని, ఎక్స్‌రే యూనిట్‌కు కూడా అవసరమైన విద్యుత్ సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక క్యాజువాలిటీ విభాగం ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని వైద్యశాల పర్యవేక్షకులను ఆదేశించారు. అలాగే రోగులకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో వహనాలు ఎక్కడంటే అక్కడ పార్కింగ్ చేస్తున్నారని క్రమపద్ధతి పాటించేందుకు పార్కింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్ర ధాన వైద్యశాల పర్యవేక్షకులు డా।। వెంకటరత్నం, టిజిఎండిసి ఇఇ నందు పటేల్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డిపాల్గొన్నారు.

## నేడు,రేపు ప్రతి పోలింగ్ కేంద్రంలో
# ప్రత్యేక శిబిరాలు

ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవాలి * యువ ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరికి చోటు కల్పించడం అనర్హులైన వారి పేర్లు జాబితాలో లేకుండా చూడడం లక్ష్యంగా ఈ నెల 15,16 తేదీల్లో జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక శిబిరాలు, నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన పౌరులు తొలిసారిగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే యువత ఈ ప్రత్యేక శిభిరాలను సందర్శించి ఫారం 6ద్వారా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలలని సూచించారు. ఈ శిబిరాల్లో సంబందిత బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు) అందుబాటులో ఉంటారని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగంచుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మహాచండీగా ఏడుపాయల వనదుర్గామాత



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవాని అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు మహా చండి. (కుష్మాండ దేవి) అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి క్షేత్రంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. వేకువ జామునే మూల విరాట్ అయిన అమ్మవారిని మహా చండీ రూపంలో అలంకరించి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. గోకుల్ షెడ్ లో శ్రరన్న వరాత్రులు నిర్వహిస్తున్న మండపంలో అమ్మవారిని ఆకుపచ్చ రంగు వస్త్రాలతో అత్యంత సుందరంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుపాయలకు తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక మండపంలో అలంకరించిన అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాపన్నపేట ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయిబాబా, నరేష్, మహేష్, యాదగిరి, దీపక్ రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా 'బతుకమ్మ'

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులకు ఆదేశించారు.బుధవారం సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, మచ్చవానికుంటా, నర్సాపురం చెరువు, రంగదాంపల్లి చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను జిల్లాలో క్రితం కంటే ఈ ఏడాది అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోమటి చెరువు వద్ద పారిశుద్ధ్యం నిర్వహణ లోపాలు లోపాలు ఉండడం వల్ల నిర్వహణ ఇన్‌చార్జిలు, టూరిజం డిపార్ట్‌మెంట్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పండుగ బతుకమ్మ అని సద్దుల బతుకమ్మ వరకు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యంతో పాటు నిర్వహణ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. టూ రిజం అధికారి కలెక్టరేట్ కి రావాలని టూరిజం శాఖ సిబ్బందిని హెచ్చరించారు. టూరిజం , మున్సిపల్ అధికారులు సమన్వయంతో పగడ్బందీగా కోమటి చెరువు పై ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.చెరువుల వద్ద మహిళలు, పిల్లలు, పెద్దలు లోపలికి వెళ్లకుండా సైన్ బోర్డులు పెట్టాలని, ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర వస్తువులు ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ ఏర్పాటు, సద్దుల బతుకమ్మ వరకు మిగతా రోజుల వరకు స్థానిక మహిళలు వేసే చిన్న బతుకమ్మను వ్యర్థాలను ప్రతి రోజు శుభ్రం చేయాలని, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రహదారుల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన బారికేడ్లు, లైటింగ్, వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ డిఇ ప్రేరణ, సిబ్బంది, పోలీస్ అధికారులు, స్థానిక వార్డు ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఓటరు నమోదు అధికారి

ఆర్‌డిఒ కృష్ణవేణి

**ప్రజాపక్షం/ములుగు:** ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు అధికారి, ఆర్‌డిఓ కృష్ణవేణి సూచించారు. బుధవారం ములుగు ఆర్‌డిఓ కార్యాలయంలో తన ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ..2026, వరంగల్..ఖమ్మం..నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియలపై చర్చించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు అధికారి, ఆర్‌డిఓ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులు, ముఖ్యంగా 18 నుండి 19 ఏళ్ల యువత ఓటరు నమోదుకు ముందుకు రావాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అనుసంధానం కాని ఓటర్ల వివరాలు, అసంగతతలున్న నమోదులకు సంబంధించి 41,900 నోటీసులు రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 41,764 నోటీసులను అందజేశామని, మిగిలిన నోటీసులను రాబోయే వారం పది రోజుల్లో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 17న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అక్టోబర్ 7 వరకు దరఖాస్తులు, అభ్యంతరాలు స్వీకరించినట్లు వివరించారు. ఫారం..6 ద్వారా 748, ఫారం...7 ద్వారా 13, ఫారం..8 ద్వారా 803 దరఖాస్తులు అందాయని తెలిపారు. . అందిన దరఖాస్తులు, అభ్యంతరాల జాబితాలపై సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్లు గణపతి, నితీష్, సంబంధిత సిబ్బంది, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని తెలంగాణ పోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) ఆధ్వర్యంలో మన ఓటు మన గౌరవం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ప్రకటించిన అభ్యర్థుల్లో ఉద్యమకారులు లేరని అన్నారు. శాసనమండలిలో ఉద్యమకారుల గొంతు వినిపించాలని, అన్ని పార్టీలు ఉద్యమకారులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజినీకాంత్, జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య, రాష్ట్ర నాయకులు నర్సింహారెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ కొండ వెంకన్న, జిల్లా కార్యదర్శి అనపురం వెంకన్న గౌడ్, నాయకులు వెంకన్న, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మహా అన్నప్రసాద కార్యక్రమానికి ఎస్‌పికి ఆహ్వానం

**ప్రజాపక్షం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న మహా అన్నప్రసాద కార్యక్రమానికి జిల్లా ఎస్‌పి సిరిశెట్టి సంకీర్త్‌ను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. హనుమాన్ టెంపుల్ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు కమిటీ సభ్యులు ఎస్‌పిని కలిసి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చింతకుంట్ల శ్రీనివాస్, పెంట కిరణ్, చేను అరుణ్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ శిక్షణ కల్పించాలి

జిల్లా అధ్యక్షుడు జన్నారపు రమేష్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల అధ్యక్షుడు బొబ్బా మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన గోవిందరావుపేట మండలంలో ఆదరణ గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా జన్నారపు రమేష్ ఆర్‌ఎంపీ మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జన్నారపు రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు అందుబాటులో లేని చోట్ల ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పేదలకు ప్రథమ చికిత్స అందిస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన ఆర్‌ఎంపీ, పీఎంపీలకు నిబంధనలకు అనుగుణంగా శిక్షణ అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో జనాభాకు తగిన స్థాయిలో అర్హత కలిగిన వైద్యులు అందుబాటులో లేని పరిస్థితుల్లో తగిన శిక్షణ పొందిన గ్రామీణ వైద్యుల సేవలను చట్టపరిధిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ వైద్యులు ప్రస్తుతం తమ పరిధిలో చికిత్స అందిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామీణ వైదుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ గ్రామీణ వైద్యులు హేమాద్రి, జిల్లా సలహాదారు వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు ఐలయ్య ,శ్యాం, రాజేందర్,నాగరాజు ,రమేష్ ,శివ,కుమారస్వామి,అజారొద్దీన్,వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**ప్రజాపక్షం/చిట్యాల:** క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని భూపాలపల్లి అదనపు ఎస్‌పి నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో నిర్వహిస్తున్న చల్లగరిగ క్రికెట్ ప్రీమియర్ లీగ్(సిసిపిఎల్) పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. టోర్నమెంట్‌కు భూపాలపల్లి అదనపు ఎస్‌పి ఏ నరేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, చిట్యాల ఎస్‌ఐ పోచంపల్లి సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్‌పి క్రీడాకారులను పలకరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌ఐ సతీష్ స్వయంగా బ్యాటింగ్‌చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంపన్న, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, సిసిపిఎల్ నిర్వాహక కమిటీ సభ్యులు, యువకులు, క్రీడాభిమానులు, పాల్గొన్నారు.

## నేత్ర ప్రధానంగా లయన్స్ సేవలు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని కోల్కొండ గ్రామంలో బుధవారం ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరుశరాములు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 40 మందికి నేత్ర పరీక్షలు నిర్వమించగా, శస్త్ర చికిత్సకు అర్హులైన వారిని హన్మకొండ లయన్ కంటి ఆసుపత్రికి తరలించి ఐఓఎల్ శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు రీజియన్ చైర్మన్ జైన రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ బాధ్యులు రాజశేఖర్ రెడ్డి, శంకర్, లింగం, ప్రవీణ్, పరుశరాములు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరి నిర్మూలనకు విస్తృత అవగాహన

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వెట్టిచాకిరీ, బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల పరిరక్షణ, వెట్టిచాకిరీ, బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన స్వేచ్ఛా గమనం ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ ఐడిఓసి కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పని.. మీ జీతం.. మీ స్వేచ్ఛ అనే నినాదంతో చేపట్టిన ఈ ప్రచార కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, పారిశ్రామిక ప్రాంతాలు, నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వారి హక్కులు, చట్టపరమైన రక్షణలు, వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. బాధిత కార్మికులకు అవసరమైన సహాయం అందించేందుకు 08069434343 హెల్ప్ లైన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్మికుల స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. వెట్టిచాకిరీ రహిత జిల్లాగా జయశంకర్ భూపాలపల్లిని తీర్చిదిద్దేందుకు అధికారులు, పౌరసమాజ సంస్థలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వెట్టి చాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కార్మిక శాఖ అధికారి వినోద, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి బాబురావు, ఎఫ్‌ఎం ఎస్సెన్ ఎన్జీవో కోఆర్డినేటర్ ఇక్బాల్ పాషా, క్లస్టర్ కో ఆర్డినేటర్లు ప్రసాద్, ప్రదీప్, రాకేష్, పునరావాస కో ఆర్డినేటర్ నరసింహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్

**ప్రజాపక్షం/ జనగామ:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ కొత్త ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదలైనట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సందీప్‌కుమార్ ఝూ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ 01 నవంబర్ 2026 అర్హత తేదీగా నిర్ణయించడం జరిగిందన్నారు. 01 నవంబర్ 2026 నాటికి కనీసం మూడు సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన అభ్యర్థులు ఫారం 18 దరఖాస్తును ఎఈఆర్‌ఓకు నియమిత అధికారికి సమర్పించాలన్నారు. నవంబర్ 6 వరకు ఫారం 18దరఖాస్తులు స్వీకరిస్తారని, నవంబర్ 20 వరకు ముసాయిదా జాబితా తయారీ, ముద్రణ ప్రక్రియ పూర్తి చేసి నవంబర్ 25న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారన్నారు. అదే రోజు నుండి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్‌లు అభ్యంతరాలు స్వీకరిస్తారని, డిసెంబర్ 25 లోగా వాటిని పరిష్కరించి సప్లిమెంట్లను సిద్ధం చేస్తారని, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు.

## కడవెండిలో ఎస్‌ఎస్‌సి టాపర్లకు నగదు పురస్కారాలు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కడవెండి ప్రభుత్వ పాఠశాలలో 202526 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన ఐదుగురు విద్యార్థులకు రేణుక మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నగదు పురస్కారాలు అందజేశారు. సమీక్ష, రాంచరణ్‌కు రూ.10వేల చొప్పున, నిహరిక, అభిలాష్‌కు రూ.7500 చొప్పున, సింధుకు రూ.5వేల నగదు బహుమతులు అందించారు. రేణుక స్మారకార్థం ఏర్పాటుచేసిన ట్రస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తామని ఆమె తండ్రి గుమ్మడవెల్లి సోమయ్య తెలిపారు. రేణుక రచనలను సేకరించి సంపుటాలుగా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయ సంఘాల నేతలు నరసింహారెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, సర్పంచ్ రాములు, లీనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక గర్జనకు బిఆర్‌ఎస్ శ్రేణులు

సుమారు 500 మంది బయలుదేరిన వైనం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహిస్తున్న సింగరేణి కార్మిక గర్జన కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాయి. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో టిబిజికెఎస్ నాయకులు, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు కలిసి సుమారు 500 మంది గోదావరిఖనికి బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల హక్కులు, సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి సంపద పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ కార్మిక గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బడితల సమ్మయ్య, టిఆర్‌ఎస్ నాయకులు కటకం జనార్ధన్, సిద్ధు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాగపురి కిరణ్ కుమార్

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** నిరుపేద కుటుంబాలకు రూ.2.75లక్షల సిఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసిలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అందజేశారు. రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన తరిగొప్పుల మండలానికి చెందిన కొయ్యడ నాగరాజుకు కృత్రిమ కాలు ఏర్పాటు కోసం రూ.1.25లక్షలు, పోతారం గ్రామానికి చెందిన బూరగోని మల్లయ్య కాలు శస్త్ర చికిత్స కోసం రూ.1.25 లక్షలు, పోతారం గ్రామానికి చెందిన బూరగోని మల్లయ్య కాలు శస్త్రచికిత్స కోసం రూ.1.50లక్షలు మంజూరు చేయించారు. బాధిత కుటుంబాలు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు కనకయ్య, సంపత్, కుమార్, అంజిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, చంద్రయ్య, అంజయ్య, రాజు, కృష్ణ, వెంకట్ యాదవ్, వెంకట్ రెడ్డి, నాని, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్పించిన సర్పంచ్

**ప్రజాపక్షం/నెక్కొండ:** చంద్రుగొండ గ్రామంలోని బొడ్రాయి వద్ద ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్ బక్కి కవిత అశోక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌ను మరోచోటుకు మార్పించారు. సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను పురస్కరించుకొని బొడ్రాయి పరిసర ప్రాంతాలను సైతం శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పాకాల మహిళా బ్యాంకులో అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరక్క పువ్వుతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు ఆడి పాడి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర విజయ, పద్మ, గండు శ్రీదేవి, గాధగోని నిర్మల, రాపాక మాణిక్యం, మండల పద్మ, దేవులపల్లి వాణి, గోడిశాల వనజ, బొమ్మగాని మంజుల, తక్కలపల్లి ఉమా, వాసం కరుణ, పెండెం స్పందన, పూజారి ప్రసన్న తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అతిథి అధ్యాపకుల సమావేశం

**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల సమస్యలు, ఉద్యోగ భద్రత, వేతనాలు, ఇతర న్యాయమైన డిమాండ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. సురేందర్ రెడ్డి హాజరయ్యారు.అతిథి అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, వేతనాల మెరుగుదల వంటి అంశాలపై ఐక్యంగా పోరాడాలని సూచించారు. అతిథి అధ్యాపకుల న్యాయమైన డిమాండ్లను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అతిథి అధ్యాపకుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యతతో ముందుకు సాగాలని ఈ సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

## అమ్మవారి భక్తులకు మహా అన్నప్రసాదం!

**ప్రజాపక్షం/నెక్కొండ:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ నెక్కొండలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద హనుమాన్ ఆలయ ఆవరణలో, హైస్కూల్ సెంటర్ భద్రకాళి యువత అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపాల ఆవరణ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి భావంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

# భూముల రీసర్వేకు ప్రజలు సహకరించాలి

### అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్



**ప్రజాపక్షం/రాయపర్తి:** భూముల రీసర్వేకు ప్రజలు సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని జగన్నాధపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన భూముల రీ సర్వే గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ భూముల రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీసర్వే చేపట్టాలని అన్నారు. భూముల రీసర్వేపై రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమలు రీసర్వేను పకడ్బందీగా నిర్వహిస్తుందని తెలిపారు. భూముల రీసర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్‌డిఓ సుమ, తహసీల్దారు శ్రీనివాస్, డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఇన్స్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రాజేంద్రాచారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, సర్పంచ్‌లు బద్దం సుగుణమ్మ, దేదావత్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను అణగదొక్కుతున్న అగ్రవర్ణాలు

### జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** దేశ జనాభలో 60 శాతం ఉన్న బిసిలను అగ్రవర్ణాలు అనణగదొక్కుతున్నాయని వరంగల్ జిల్లా బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు . ఈ నెల 16 వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ ఉర్సు జంక్షన్ రాజశ్రీ గార్డెన్‌లో జరిగే బిసి హక్కుల సాధన సమితి జిల్లా రెండో మహాసభను బిసిలు విజయవంతం చేయ్యాలని కోరారు . ఈ సందర్భంగా చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 80 ఏండ్లు దాటిన ఆర్థిక ,రాజకీయ ,సామాజిక రంగాలలో సమన్యాయం జరుగకుండా అగ్రవర్ణాలు అణగదొక్కుతున్నారని ఆరోపించారు . ఎస్‌ఎస్‌టిలకు విధ్యా ,ఉధ్యోగాలలో స్థానిక సంస్థలలో అసెంబ్లీ పార్లమెంట్‌లో పోటి చేయడానికి వారి జనాభ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించే విధంగా రాజ్యాంగ రక్షణలు కల్పించిన అగ్రవర్ణలు వాటిని తుంగలో తొక్కతున్నారన్నారు .2019లో అగ్రవర్ణాలైన బ్రహ్మణ .క్షత్రియ ,వైశ్య ,కమ్మ ,రెడ్డి ,వెలమ తదితర కులాలకు ఈడబ్ల్యుస్ రిజర్వేషన్లు కల్పించి బిసిలకు అన్యాయం చేశారన్నారు . హిందు మతానికి బ్రాండ్ అంబాసిడర్‌గా చెప్పుకొంటున్న బిజెపి మోడి ప్రభుత్వం అగ్ర కులాల లెక్కలు తీయకుండానే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు . విధ్యా ఉధ్యోగ అసెంబ్లీ ,పార్లమెంటు స్థానాలలో ఒపెన్ కేటాగిరిలో అగ్రవర్ణలే 80 శాతం వాటా కలిగి ఉన్నారని చెప్పారు . రాజ్యాంగ బద్ధంగా బిసిలు ఐక్యమత్యంతో పోరాటం చేసి హక్కుల సాధించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు .

# ఎంఎల్‌సి అభ్యార్థిని గెలిపించేందుకు పట్టబద్రులు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** కాంగ్రేస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యార్థి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించేందుకు పట్టబద్రులు సిద్ధం కావాలని నర్సంపేట ఎంఎల్‌సి కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి కోరారు . బుధవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ అధ్యక్షతన వరంగల్ ,నల్గోండ ,ఖమ్మం జిల్లాల పట్టుబద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గోని మాట్లాడారు . ఈ సందర్భంగా ఎంఎల్‌సి మండల ఇంచార్జీ బాద్యత నర్సంపేట ఎంఎల్‌ఏ ఆధేశాల మేరకు చార్ల శివాకుమార్‌రెడ్డిని నియమించారు . ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలో ఉన్న పట్టుబద్రులతో ఓట్లను ఎంఎల్‌సి అభ్యార్థి సర్వోత్తంరెడ్డికి మద్దతు ఇచ్చే విధంగా కృషి చేయ్యాలని కోరారు . ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు , డైరెక్టర్లు వైనాల అశోక్ ,బత్తిని మల్లయ్య , త్రికోపెల మురళీ ,మండల పార్టీ నాయకులు రాజారాం ,భూక్య భావ్‌సింగ్ ,మాసంపెల్లి అఖిల్ ,గద్దల సురేష్ పాల్గోన్నారు .

# పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కోఆర్డినేటర్‌గా మల్లేష్



**ప్రజాపక్షం/ఖానాపురం:** వరంగల్...ఖమ్మం...నల్లగొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా బుధరావుపేటకు చెందిన కోడి మల్లేష్ యాదవ్‌ను నియమించారు. ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాలు, నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ పబ్బతి సతీష్‌రెడ్డి సూచనల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఖానాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, పిఏసిఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లే శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నిర్ణయించారు. గ్రామాల వారీగా సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడం ఎల్లగౌడ్, సర్పంచ్‌లు జాటోతు వినోద్‌కుమార్, పిండి అనూష కుమార్, పెసరు రాణి గోవర్ధన్‌రెడ్డి, లింగిడి వెంకటేశ్వర్లు, గట్టి సారంగపాణి, చలిగంటి మల్లికార్జున్, నునావత్ మోహన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికల సమన్వయకర్తలుగా బండి , బర్ల

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి ఎన్నికల సమన్వయకర్తలుగా బండి శివకుమార్, బర్ల వీరభద్రంను నియమించారు. నర్సంపేట ఎంఎల్‌సి ఎన్నికల కోఆర్డినేటర్ సతీష్‌రెడ్డి ఈ నియామకాన్ని ప్రకటించారు. నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడ్య తిరుమల్ చౌహాన్ అధ్యక్షతన ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సమావేశానికి హాజరైన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌సి అభ్యర్థి సర్వోత్తం రెడ్డి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్యంతో పార్టీ శ్రేణులన్ని సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్లు ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పత్తిపాక సర్పంచ్ లావుడ్య సామ్య, పాల్గొన్నారు.

## గుండె రక్తనాళాల్లో కాల్షియం అడ్డంకికి అధునాతన చికిత్స

### వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఘనత



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :**మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో అత్యాధునిక ఆర్బిటల్ అథెరెక్టమీ సాంకేతికతను ఉపయోగించి సంక్లిష్టమైన కరోనరీ యాంజియోప్లాస్టీని వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. గుండె రక్తనాళాల్లో తీవ్రంగా కాల్షియం పేరుకుపోయిన క్లిష్టమైన కేసులో ఈ అధునాతన సాంకేతికతను ఉపయోగించడం ద్వారా వరంగల్ ట్రై సిటీ ప్రాంతంలో గుండె వైద్య సేవల్లో మెడికవర్ హాస్పిటల్స్ మరో కీలక ముందడుగు వేసింది.డయాబెటిస్‌తో బాధపడుతున్న 75 ఏళ్ల పురుషుడికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో గుండె రక్తనాళంలో తీవ్రమైన అడ్డంకితో పాటు అధికంగా కాల్షియం పేరుకుపోయినట్లు గుర్తించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మాదాని మాట్లాడుతూ, "గుండె రక్తనాళాల్లో అధికంగా కాల్షియం పేరుకుపోయినప్పుడు యాంజియోప్లాస్టీ నిర్వహించడం వైద్యపరంగా సవాలుతో కూడుకున్నదని,ఇలాంటి క్లిష్టమైన కేసుల్లో ఆర్బిటల్ అథెరెక్టమీ, ఐవియూఎస్ వంటి ఆధునిక సాంకేతికతలు రక్తనాళాల పరిస్థితిని మెరుగ్గా అంచనా వేయడానికి, చికిత్సను మరింత ఖచ్చితత్వంతో నిర్వహించడానికి సహాయపడతాయి. అధునాతన వైద్య పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా క్లిష్టమైన గుండె సమస్యలతో బాధపడుతున్న రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు వీలవుతుంది" అని తెలిపారు.ఈ చికిత్సలో కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ నమ్రత, డీఎంఎస్ డాక్టర్ అనిత, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా పాల్గొని, సంక్లిష్టమైన గుండె చికిత్సను విజయవంతంగా నిర్వహించిన కార్డియాలజీ బృందాన్ని అభినందించారు.

## నెక్కొండ ఎస్ఐకు సన్మానం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పోలీస్‌స్టేషన్ నూతన సబ్ ఇన్స్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రవణ్‌కుమార్‌ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్ చౌహాన్, రెడ్లవాడ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, ఎస్‌సి సెల్ మండలాధ్యక్షుడు పొలిశెట్టి భాను, నర్సంపేట న్యాయస్థాన ఏజిపి బండి శివకుమార్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన రమేష్, తదితర కాంగ్రెస్ పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు పర్శనాయక్ తండాలో రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన 63 కేవీఏ వ్యవసాయ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డిటిఆర్)ను 16వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్‌నాయక్ ప్రారంభించారు. పర్శనాయక్ తండాలో రైతులు తరచూ ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, షార్ట్ సర్క్యూట్ కారణంగా కలుగుతున్న ఇబ్బందులను గుర్తించిన కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి, రైతుల సమస్యల పరిష్కారం కోసం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేశారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గుతాయని స్థానిక రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చొరవ తీసుకున్న కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్‌కు తండా ప్రజలు, రైతులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సహకరించిన ఎన్‌పీడీసీఎల్ (విద్యుత్ శాఖ) అధికారులకు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ అజ్మీరా శంకర్‌నాయక్, ఎన్‌పిడిసిఎల్ ఏఈ ప్రభాకర్, లైన్ ఇన్స్‌స్పెక్టర్ వీరస్వామి, జేఎల్‌ఎం ప్రశాంత్, ఆన్‌మాన్ రాజేష్, మాజీ సర్పంచ్ బానోతు గాంధీ నాయక్, కొర్ర రామ్‌లాల్, అజ్మీరా శివరామ్, కొర్ర జెల్‌సింగ్, కొర్ర ఓంకార్, కొర్ర చేతన్, కొర్ర రాహుల్, కొర్ర రాజశేఖర్, కొర్ర వీరన్న, బానోతు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీపై మొక్కజొన్న విత్తనాలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండల రైతులకు 50 శాతం రాయితీపై డిహెచ్ఎమ్ 206 రకం సర్టిఫైడ్ మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయశాఖ అధికారి కవిత ఒకప్రకటనలో తెలిపారు. ఈసంధర్భంగా కవిత మాట్లాడుతూ 4కిలోల సంచి ధర రూ,760 కాగా రాయితీపై రూ, 380లకే అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్ బుక్ ,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో రైతు వేదికలోని వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

## పేద విద్యార్థులకు ఉచిత విద్యాబోధన

**ప్రజాపక్షం/గణపురం:** పేద విద్యార్థులకు ఉచిత విద్యాబోధన ప్రశంసనీయమని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. ప్రదం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా సెలవులను సద్వినియోగం చేసుకునేలా పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత విద్యాబోధనతో పాటు, క్రీడలు, చిత్రలేఖనంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్ల సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేలా ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ హాజరై విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యతో పాటు క్రీడలు, కళలపై ఆసక్తి పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఇన్‌స్ట్రక్టర్ మొబిలైజర్లు మండల సందీప్, మండల కవిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి, వార్డు సభ్యులు కోడపాక అనిల్‌లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోచింగ్ క్యాంప్ విజయవంతం

### క్రీడాకారులకు ఘన న్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలేంద్రంలోని పాఠశాల ప్రాంగణంలో పాఠశాల పిడి గుర్సింగ పూర్ణిమ,కోచ్ కురుసం అశోక్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 14 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడాకారుల పది రోజుల శిక్షణ శిబిరం బుధవారం విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు పోలీసు అధికారులు,నాయకులు,ఉపాధ్యాయులు,క్రీడాకారులు,క్రీడాభిమానులు హజరై క్రీడాకారులను అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రాంతంలో నిర్వహించే క్రీడల అభివృద్ధికి తమవంతుసహాకారం అందిస్తామని హామీ ఇచ్చారు.తొలిసారి మహాదేవపూర్‌లో రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అనంతరం జాతీయ సాథయిలో పాల్గొన్న క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.అనంతరం పిడి పూర్ణిమ మాట్లాడుతూ మొదటి రోజునుంచి శిక్షణా శిభిరం ముగింపు వరకు సహాకరించిన దాతలు,గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహాకారంతో శిక్షణా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించామని అన్నారు.భవిశ్యత్తులో ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కారక్రమంలో సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,ఎస్సై సాంబమూర్తి,నాయకులు వామన్ రావు,క్రీడాకారులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి స్థలం పరిశీలన

### రూ.10లక్షల నిధులు కేటాయించిన ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి



**ప్రజాపక్షం/ఖానాపురం:** మహిళా సంఘాల బలోపేతం, సభ్యులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ధర్మారావుపేట గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి రూ.10లక్షల నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని నాయకులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించి శిలాఫలకం ఏర్పాటు చేసేందుకు డోజర్ సహాయంతో స్థలాన్ని చదును చేసి, పరిసరాలను శుభ్రం చేసే పనులు చేపట్టారు. మహిళా సంఘాలకు శాశ్వత భవనం అందుబాటులోకి వస్తే సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు వీలవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం పిఏసిఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ యాదవ్, ధర్మారావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ముదురు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి రవి, ఉప సర్పంచ్ కొనకటి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోడ నవీన్, వార్డు సభ్యులు తండ వెంకన్న, అలువాల అనిల్, కొనకటి మోహన్, సీనియర్ నాయకులు కొనకటి రాంరెడ్డి, జంగిలి వెంకన్న, పాముకుంట్ల యాదగిరి, బాలుతండా గ్రామ సర్పంచ్ బానోత్ సునీత బాలకృష్ణ, అడ్డూరి రేణుక, ఇంతల ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయాల్లో బాధిత కుటుంబానికి బీమాతో ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్:** ఆపద సమయాల్లో బాధిత కుటుంబానికి బీమాతో ఆర్థిక సాయం అందుతోందని డిఆర్‌డివో శ్రీను సూచించారు. హన్మకొండలోని గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారుడు హన్మకొండకు చెందిన కుంటమల్ల గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా అతడు ప్రమాద బీమా చేయించుకోగా పరిహారంగా రూ. లక్ష బీమా మంజురైంది. కాగా నామినీ అయిన కుంటమల్ల స్వప్న కు ఆ చెక్కును బ్యాంకు ప్రతినిధులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌డివో శ్రీను మాట్లాడుతూ... ఖాతాదారుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందిస్తున్న సేవలు, సామాజిక బాధ్యతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మ్యాదరి సందీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహకారంతో నరకాసుర వధ ఉత్సవాలు

### దాతలు ముందుకు రావాలి..ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దీపావళి పండగ సందర్భంగా నవంబర్ 6న వరంగల్ ఉర్సు గుట్ట వద్దనున్న మైదానంలో నరకాసుర వధ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వ అధికారుల సహకారం తీసుకుంటామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి తెలిపారు. బుధవారం ఉర్సు ప్రతాప్‌నగర్‌లో నిర్వహించిన కమిటీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నరకాసుర వధ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలంటే ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వరంగల్ తూర్పు మాజీ మంత్రి కొండా సురేఖ, కొండా మురళీధర్‌రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కలెక్టర్ సత్యశారద, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, పోలీస్ కమిషనర్ శ్వేత, వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న దృష్టికి తీసుకెళ్ళి అవసరమైన సహకారం కోరుతామని చెప్పారు. ఉత్సవాల నిర్వహణకు ఆర్థిక వనరులు సమకూరక కమిటీ ఇబ్బందులు ఎదుర్కొంటోందని రవి తెలిపారు. గతేడాది ఉత్సవాల నిర్వహణలో రూ.29 వేల లోటు బడ్జెట్ ఏర్పడిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉత్సవాల నిర్వహణకు స్వచ్ఛందంగా విరాళాలు అందించి సహకరించాలని దాతలకు విజ్ఞప్తి చేశారు. నరకాసుర వధ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దీపావళి పరపతి సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్, ఉపాధ్యక్షులు దూడే బాల, కొమురెల్లి, సహాయ కార్యదర్శులు వనం కుమార్, ఆవునూరి రామన్న, శెట్టి మోహన్, కాటం సతీష్, ఆర్గనైజర్లు కుండె రాజు, ఆవునూరు ఐలేశం, కార్యవర్గ సభ్యులు పోలం రంజిత్, కుండె సదానందం, గౌడ కోటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/చిట్యాల:** శ్రీ మహలక్ష్మి మండల సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు చిట్యాల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ జయశ్రీ మాట్లాడుతూ మహిళలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ బతుకమ్మ పండగను ఐకమత్యంతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. మహిళల భాగస్వామ్యంతో వేడుకలు పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు దర్గ, కార్యదర్శి నిర్మల కోశాధికారి లత, ఏపిఎం కోటేశ్వరరావు, మేఘన, విఓఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్

**ప్రజాపక్షం/మరిపెడ:** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలనీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషిద్ ప్రభుత్వన్ని కోరారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టి సమావేశంలో ఆయన మాట్లడుతూ మండలం లోని అనేక గ్రామలలో సరిపడ వర్షాలు కురవక పోవడంతో భూగర్బ జలాలు అడుగంటిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు.దీనికి తోడు విద్యుత్ అంతరాయాలు రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు.ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్య రైతులు నిపుణుల సూచనల మేరకు తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలనీ కోరారు.వ్యవసాయం పై అధారపడి జీవిస్తూన్నా రైతులు పాత బ్యాంకు ఋణాల విషయంలో వత్తిడి చేయకూండ బ్యాంకులు సహకరించాలనీ కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మరిపెడ పట్టణ కార్యదర్శి అంజి, సహాయ కార్యదర్శి వీరేందర్, వెంకన్న, వీరన్న, సుధకర్, పాల్గోన్నారు.

## నూతన ఎస్ఐకు సన్మానం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండల నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన దూదిమెట్ల నరేష్‌ను బుధవారం పీచర గ్రామసర్పంచ్ మరిజె అనిత నర్సింహారావు,మల్లికుదుర్ల గ్రామసర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్,మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసంధర్భంగా ఎస్ఐ నరేష్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రల పరిరక్షణకు పోలీసులుశాఖ చేస్తున్న కృషిని వారు అభినందించారు.ప్రజలకు పోలీసుల సహకారం నిరంతరం అందాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పీచర గ్రామఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్,మల్లికుదుర్ల గ్రామఉపసర్పంచ్ కత్తి దయాకర్,కొలిపాక వెంకటేష్,సొన్నాయిల రాజు,ఎర్రగొల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు అవార్డు జాబితాపై ఆర్‌డిఓ విచారణ

**ప్రజాపక్షం / భీమదేవరపల్లి :** గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబందించిన అవార్డు జాబితాపై ఆర్‌డిఓ ఎన్ వెంకటేష్ బుధవారం విచారణ చేపట్టారు.ప్రాజెక్టు పరిధిలోని కొత్తకొండ,గట్లనర్సింగాపూర్,ముస్తాఫాపూర్,ముల్కనూర్,వంగర,మల్లారం,ముత్తారం గ్రామాలకు సంబందించిన అవార్డు జాబితా వివరాలను పరిశీలించి,ఆయాగ్రామాల ప్రజల నుంచి సమచారం సేకరించారు. ఈకార్యక్రమంలో భీమదేవరపల్లి తహసీల్దార్ బి రాజేష్‌తో పాటు సంబందిత గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలను అరికట్టేందుకే విద్యుత్ దీపం ఏర్పాటు

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ గ్రామ శివారులోని వంగపల్లి క్రాస్ రోడ్డు వద్ద చిమ్మని చీకటిలో రాత్రివేళల్లో ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారని గమనించిన వంగపల్లి గ్రామ సర్పంచ్ నకిర్త రాజు 15 వాట్స్ డిటిఆర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ... ఎంతో కాలంగా చీకటిలో ప్రయాణం చేస్తూ ప్రయాణికులు వంగపల్లి క్రాస్ రోడ్ నుండి జమ్మికుంట, వేములపల్లి వంటి ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. గతంలో కొన్ని రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయి. ప్రమాదాల నివారణ కోసమే విద్యుత్ దీపం ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. విద్యుత్ దీపం ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్

**ప్రజాపక్షం/నర్సంపేట:** మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు దుర్గామాత అమ్మవారి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు మహాచండిదేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మహాదేవుని రాజ్ వీర్, గుడికందుల సదానందం, వార్డు యూత్ అధ్యక్షులు కాట అఖిల్, కీసరి రాజీవ్, స్వామిశెట్టి శేఖర్, ముదరబోయిన రాజు, నల్గొండ వంశీ, పోలబోయిన ప్రణయ్, చీకటి శివమణి, పాల్గొన్నారు..

## దుర్గామాతకు పూజలు... మహా అన్నదానం

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ రాలచెట్టు వద్ద శ్రీ కనకదుర్గ మహిళ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నాలుగోరోజు మాజీ సర్పంచ్ గంధసిరి రవి కుమార్ దంపతులు, గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమం చేశారు. దుర్గామాత దర్శనానికి వచ్చిన భక్తులకు అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ భజన మండలి అధ్యక్షురాలు పెరుమాండ్ల, సభ్యులు గౌరమ్మ, జక్కు లక్ష్మి , పచ్చిమట్ల సరళ, మాధవి, జమున, శైలజ, మౌనిక, పబ్బు శైలజ భాగ్యలక్ష్మి , సరోజన, రాణి, సంధ్య, పద్మ, కవిత, రజిత, మేడిపల్లి అహల్య, ముక్కర మల్లికాంబ, మార్క మాధవి, సరిత, బైరి రాజమణి, కోండి స్వాతి, నిత్య, వేముల రజని, మంద అనూష, శారద, జేరిపోతుల రమ, మంద కళ్యాణి, కొండ సహస్ర దూలం సాహితి, దాసరి స్వప్న, ఈటల రమ, పచ్చిమట్ల రాజయ్య, పెరుమాండ్ల పర్శరాములు, పబ్బు మల్లేష్, భక్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం గ్రామ సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన బట్టలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చేతుల మీదుగా పారిశుద్ధ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణి సింధుజ మరియు అంగన్వాడి టీచర్ జ్యోతి ఆశ వర్కర్ రాణి తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** తన సొంత ఖర్చులతో అమ్మానాన్నల పేర్ల పైన మృతులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటి నారు. నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఎస్సీ మాల కులానికి చెందిన మను బోతు పోచయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీనివాసు తన అమ్మ లక్ష్మి నాన్న ఆశయ్య జ్ఞాపకార్థం మృతుని కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబం కడుపేద కుటుంబముగా ఉన్నందున ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా అందించిన శ్రీనివాస్ కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, వార్డు మెంబర్ శ్రీకాంత్, జలంధర్, నాగయ్య, నరేష్, రాజ్యం, వంగరాజు, కాంభోజ బాల నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీ దేవి స్వరూపిణిగా మర్పడగ విజయదుర్గ



**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాక మండలం మర్పడగ విజయదుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శాకంబరీ దేవి స్వరూపిణిగా విజయదుర్గ భక్తులకు దర్శనం ఇచ్చింది. క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం, చతుష్షష్టి ఉపచార పూజ, నవావరణ హవనం కుంకుమపూజలు తదితర కార్యక్రమాలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హరినాథ్ శర్మ మాట్లాడుతూ శాకంబరీ దేవి విశిష్టతను తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు.

# మల్లన్న పరిసరాల్లో అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

**ప్రజాపక్షం/కొమురవెల్లి :** కొమురవెల్లి మల్లన్న దేవస్థానం పరిసర ప్రాంతంలోని ఎల్లమ్మ గుడికి వెళ్లే దారిలో రోడ్డును ఆనుకుని చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కమిటీ నాయకులతో కలిసి నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, దేవస్థానానికి రోజురోజుకూ భక్తుల రాక పెరుగుతున్న నేపథ్యంలో రహదారులను ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపడితే వాహనాల రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారులు ఇప్పటికే ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయినా దేవస్థానం, గ్రామపంచాయతీ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని, ఇందులో



అధికారుల నిర్లక్ష్యం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణాన్ని నిలిపివేసి, రహదారికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా, మండల కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తేలు ఇస్తారి, ఉల్లంపల్లి సాయిలు, సార్ల యాదయ్య, మేకల కృపాకర్, గాంధారి శ్రావణాచారి, ఆరుట్ల దయానందు, మల్లం అంజయ్య, తేలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా శ్రీ విద్యాదరి దివ్య దర్శనం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం హిందూ ధర్మంలో ఆదిశక్తి అత్యున్నత రూపమైన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ,



సుప్రభాతం, గిరి ప్రదక్షణం, అలంకారం, పంచ హారతులు, చతుషష్టూపచార పూజ, రాజోపచార పూజలు, చండీ హోమం తదితర ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## కొత్తపేటలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం..

- హాజరైన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థుల సహాయ సహకారాలతో గ్రామంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవ కమిటి సభ్యులతో కలసి దుర్గామాతకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో పంటలు పుష్కలంగా పండి పిల్లాపాపలతో అన్నదాతలు, మండల ప్రజలు ఆనందమయ జీవితం గడపాలని



కోరుకుంటున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సీనియర్ నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ లింగరబోయిన రాములు, ఉపసర్పంచ్ శేఖర్‌గౌడ్, భరత్‌రెడ్డి, సత్యగౌడ్, సోమన్నగారి రామాగౌడ్, ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సి ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్ నియామకం

**ప్రజాపక్షం/ రామాయంపేట:** రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేక ఇక్కడి ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక చొరవతో డాక్టర్‌ను నియమించినట్లు స్థానిక బీజేపీ నాయకులు కౌన్సిలర్ శంకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మాపూర్ సర్పంచు గొల్లపల్లి నవీన్‌గౌడ్, అక్కన్నపేట సర్పంచు బక్కయ్యగారి యాదగిరి, పబ్బ సత్యనారాయణలు తెలిపారు. బుదవారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇక్కడ నూతన భవనం ఏర్పడిన 8 సంవత్సరాల నుండి గైనకాలజిస్ట్ లేకపోవడంతో ఇక్కడి ప్రాంత మహిళలు సిద్దిపేట, మెదక్, కామారెడ్డి తదితర ప్రాంతాలకు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లేవారని అన్నారు. ఈవిషయాన్ని మెదక్ ఎంపీ తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి గైనకాలజిస్ట్‌ను నియమించడం జరిగిందన్నారు. దీంతో పాటు డెంటల్ డాక్టర్ అందుబాటులో



ఉండి డెంటల్ కుర్చీ లేకపోవడంతో రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారని ఎంపీ తన స్వంత నిదులతో కుర్చీనీ కూడా అందించడం జరిగిందన్నారు. మెదక్ పార్లమెంట్ అభివృద్ధి కోసం పరితపిస్తున్న ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భాను చందర్, ఓబిసి మహిళా మోర్చా నాయకురాలు లావణ్య, చిమ్మనమైన అశోక్, కటికె కార్తీక్, దామోదర్‌రావు, పట్టణ యువమోర్చా అధ్యక్షులు పోచమ్మల కన్నయ్య, బండి యాదగిరి, అరవింద్‌లు పాల్గొన్నారు.

## నేడు వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

**ప్రజాపక్షం/రామాయంపేట:** భారత ప్రదాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు బీజేపీ నాయకులు పబ్బ సత్యనారాయణ తెలిపారు. బుదవారం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని గురువారం పట్టణంలోని మెహెర్ సాయి ఫంక్షన్ హాల్లో వికలాంగులకు సుమారు 3వందల మందికి ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరతున్నారని తెలిపారు.

## రిమ్మనగూడలో కేటీఆర్‌కు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గోదావరిఖని పర్యటనకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు రిమ్మనగూడ శివారులో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. గజ్వేల్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, ఎంపీటీసీల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మ భాయి నర్సింగరావు, మదర్సా చైర్మన్ హైదర్ పటేల్ తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఆయనకు ఆత్మీయ స్వాగతం తెలిపారు.

## బీసీ విద్యార్థులు బ్యాంక్ ఖాతా వేలిముద్రలను నవీకరించుకోవాలి

**ప్రజాపక్షం / మెదక్ :** 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి 9వ, 10వ తరగతుల్లో చదువుతున్న బీసీ (వెనుకబడిన తరగతులు), ఈబీసీ (ఆర్థికంగా వెనుకబడిన తరగతులు) విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, సంబంధిత విద్యార్థులు తమ బ్యాంక్ ఖాతా వివరాలను సరిచూసుకుని, ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్ సూచించారు. స్కాలర్‌షిప్‌ల ప్రక్రియలో భాగంగా విద్యార్థులు తమ పూర్తి వివరాలతో సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించి, అవసరమైన విధంగా తమ వేలిముద్రలను నవీకరించుకోవాలని తెలిపారు. స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యార్థులు ఈ పనులను సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. కావున మెదక్ జిల్లాలోని సంబంధిత బీసీ, ఈబీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం, వేలిముద్రల నవీకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలో నివసిస్తున్న షెడ్యూల్డు కులాల (ఎస్సీ) నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో, జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ (ఎస్సీ కార్పొరేషన్), మెదక్ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న దుకాణాలను అర్హులైన అభ్యర్థులకు కేటాయించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాపన్నపేట మండలంలోని మార్కెట్ వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో నాలుగు దుకాణాలు, కొత్తపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగా నాలుగు దుకాణాలు కలిపి మొత్తం ఎనిమిది దుకాణాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆయా దుకాణాల్లో వివిధ రకాల స్వయం ఉపాధి, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఆసక్తి, అర్హత కలిగిన షెడ్యూల్డు కులాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన చివరి తేదీ నవంబర్ 11 నిర్ణీత గడువులోగా దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ లో 9121993035, 9866717136 సంప్రదించాలన్నారు.

## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ప్రొఫెసర్ కోదండరాం




**ప్రజాపక్షం/కొమురవెల్లి :** శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనానికి వచ్చిన శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఇతర అర్చకులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## గృహప్రవేశాలకు హాజరైన ఆవుల రాజిరెడ్డి



**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం బిజిలీపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి, నర్సాపూర్ ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి, లబ్దిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో ఉరివేసుకొని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** తాను సాగుచేసిన వరి పంట ఎండిపోతదనే భయంతో జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శంకర్‌తండాలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిసిన వివరాల ప్రకారం శంకర్ తండాకు చెందిన మాలోత్ శంకర్(48) తనకున్న పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పొలంలో ఉన్న వ్యవసాయ బోరు మోటర్లు కాలిపోవడంతో దానిని పైకి లేపుతున్న క్రమంలో మోటరు బోరులోనే పడిపోయిందన్నారు. చేతికొచ్చిన పంట నీరు లేక ఎండలకు ఎండిపోతుందేమోననే బెంగతో జీవితంపై విరక్తి చెంది తన పొలంలోనే చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని తండ్రి మాలోత్ భీమ్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్ధం నిమిత్తం తూప్రాన్ సివిల్ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నట్టు ఆయన తెలిపారు.

## 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా పరిధిలోని 32హుస్నాబాద్, 33సిద్దిపేట, 41దుబ్బాక, 42గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో 2026 అక్టోబర్ 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణలో భాగంగా గైర్హాజరు, వలస వెళ్లిన, మరణించిన మరియు డూప్లికేట్ ఓటర్ల జాబితా (ఏఎస్‌డీడీ)లో పేరు తొలగించబడిన ఓటర్లకు, అలాగే తొలిసారిగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే 18 సంవత్సరాలు నిండిన యువతకు, ఓటరుగా నమోదు కావడానికి అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు నమోదు కాని వారికి భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల్లో ఈ రెండు రోజుల్లో ఫారం6 సమర్పించిన వారి వివరాలను నవంబర్ 9న ప్రచురించే తుది జాబితాలో చేర్చడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ రెండు రోజులు పాటు సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలకు సహకరించాలని తెలిపారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా శిబిరాల్లో పాల్గొనాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో చేరాలి, అనర్హుల పేర్లు జాబితాలో ఉండకూడదు అనే లక్ష్యంతో ఈ ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని, అర్హత ఉన్నవారు కొత్తగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాలు చట్టపరమైన నేరం




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** బాల్య వివాహాలు చేయడం చట్టపరమైన నేరమని జెండర్ స్పెషలిస్ట్ కవిత అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల్య వివాహ నిషేధం చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చట్టపరమైన నేరం అని, బాల్య వివాహ నిషేధం చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం నేరమన్నారు. బాల్య వివాహం చేయించిన తల్లి దండ్రులు, బంధువులు పురోహితులకు అందరికీ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్యవివాహాల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి, కార్యదర్శి శ్రావణి, సింధూజ, అంగన్వాడి టీచర్ జ్యోతి, ఆశ వర్కర్ రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 28 పాఠశాలలకు గ్రంథాలయాల ఏర్పాటుకు నిధుల మంజూరు

**ప్రజాపక్షం/ : సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో 28 పాఠశాలలకు నూతన గ్రంథాలయాల ఏర్పాటుకు నిధుల మంజూరు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా సిద్దిపేట జిల్లాలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.7.56 లక్షల నిధులు విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా దరిపల్లి చంద్రం మాట్లాడుతూ, విద్యార్థులు, యువతకు గ్రంథాలయాలను చేరువ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద సిద్దిపేట జిల్లాలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పౌర గ్రంథాలయ శాఖ, హైదరాబాద్ వారి మౌఖిక ఆదేశాల మేరకు, 2026 జూన్ 3వ తేదీన జారీ చేసిన సూచనలను అనుసరించి నిధుల అంచనాలు రూపొందించినట్లు వివరించారు. ఒక్కో పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు కోసం గది మరమ్మతులకు రూ.15,000, పాఠశాల గ్రంథాలయానికి పత్రికల కొనుగోలు కోసం 12 నెలలకు రూ.12,000 చొప్పున మొత్తం రూ.27,000 కేటాయించినట్లు తెలిపారు. ఈ లెక్కన 28 పాఠశాలలకు మొత్తం రూ.7,56,000 నిధులు మంజూరయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు దరిపల్లి చంద్రం గారి ఆమోదంతో ఆయా పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీ చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులు 2026 అక్టోబర్ 13వ తేదీన ఆయా కమిటీల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల్లో పఠనాసక్తి పెరగడంతో పాటు, విజ్ఞానం, పోటీ పరీక్షల సన్నద్ధతకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల ఉచిత వైద్యశిబిరం విజయవంతం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జర్నలిస్టుల వారి కుటుంబ సభ్యుల కోసం సంగారెడ్డిలో బుదవారం నిర్వహించిన ఉచిత వైద్యశిభిరం విజయవంతం అయ్యింది. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొని అభినందించారు. నిత్యం పని వత్తిడిలో ఉండే జర్నలిస్టులు ఇలాంటి శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కుటుంబాన్ని మంచిగా చూసుకోవాలని సూచించారు. స్మాల్ అండ్ మీడియం, న్యూస్ పేపర్ అసోసియేషన్, టీయూడబ్ల్యూ జే ( ఐజేయూ) సంగారెడ్డి జిల్లా శాఖ ఆద్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. సంగారెడ్డి సన్రైజ్ హాస్పిటల్ రథ సారధి సహకారంతో శిభిరం జరిగింది. టీయుడబ్ల్యు జె. ఐజేయు రాష్ట్ర ఉపాద్యాక్షుడు ఎంఏ కే ఫైనల్ కె ఫైసల్ మాట్లాడుతూ తమ యూనియన్ రాష్ట్ర శాఖ గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించింది అన్నారు. అదే స్పూర్తితో సంగారెడ్డి జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. టీయుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అద్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం స్పూర్తితో సంగారెడ్డి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి ,వికాసానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో జర్నలిస్టులు నిత్యం అనేక వృత్తులకు గురవుతున్నారని అన్నారు. అందువల్ల తరచుగా వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలని తద్వార తగిన మందులు చికిత్స చేయించుకోవలని పేర్కోన్నారు. స్మాల్ అండ్ మీడియం అద్యక్షుడు మహమ్మద్ సిద్దిఖ్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జర్నలిస్టులతో పాటు కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడం ద్వారా ఆరోగ్యానికి ప్రాదాన్యత ఇస్తున్నట్లు తెలిసిందన్నారు. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ టీయూడబ్ల్యూ జే (ఐజెయూ) సంగారెడ్డి జిల్లా యూనిట్ ఆద్వర్యంలో సన్‌రైజ్ ఆసుపత్రి రథసాదథి తెలుగు దిన పత్రిక సహకారానికి దన్యవాదాలు తెలిపారు. వివిధ రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతో పాటు అందుబాటులో ఉన్న మందులను కూడా ఉచితంగా పంపిణి చేశారు. జిల్లాలోని ప్రింట్ ,ఎలక్ట్రానిక్ చిన్న పెద్ద దినపత్రికలు కేబుల్ మీడియా, సామాజిక మాద్యమాల ప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలసి ఈ వైద్య శిభిరంలో పాల్గొన్నారు. డిపిఆర్‌విజయలక్ష్మి అడిషనల్ డిపిఆర్ఓ ఏడుకొండల్ టీ.ఎస్ జిఓ సంఘం జిల్లా అద్యక్షుడు జావిద్ ప్రదాన కార్యదర్శి రవికుమార్ ఇతర నేతలు కసిని శ్రీకాంత్ వెంకట్ రెడ్డి యాదవరెడ్డి, పాల్గొని నిర్వాహకులను అభినందించరు. సన్‌రైజ్ హాస్పిటల్ అధినేత స్వామి గౌడ్, రథసారది, ఎండి సంతోష్ గౌడ్‌తో పాటు సాక్షి సీనియర్ స్టాఫ్‌రిపోర్టర్, బాలప్రసాద్, ఆంధ్రప్రభ సినియర్ స్టాఫ్ రిపోర్టర్ రాజు జిల్లా అక్రిడిషన్ కమిటీ సభ్యులు ప్రభాకర్, టియుడబ్ల్యుజెఐజెయు జిల్లా ఉపాద్యాక్షుడు మతీన్ మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అద్యక్షుడు ఆసిప్ కోశాధికారి సిద్దు జైన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి లక్ష్మ ణ్, ఉపాద్యక్షుడు నజీర్, టియుడబ్ల్యుజె ఐజెయు నేతలు హిమాయత్, ఇర్ఫాన్ ,రాజేశ్వర్ దినేష్, నాయక్,శ్రీకాంత్, మహేష్, గౌడ్, కొండాపూర్ రమేష్, గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

## మర్పడగలో పశువైద్య శిబిరం



**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాక మండలం మర్పడగ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకారం బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద పశువులకు చికిత్సలు చేసి మందులు ఇచ్చారు. ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు మందులు అందజేశారు. దుద్దెడ పశు వైద్యశాల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పీతాంబరం , సిబ్బంది కిషన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కూనంనేని

**ప్రజాపక్షం/చేర్యాల :** చేర్యాల మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఎస్ఈ కాటం సంజీవయ్య, రిటైర్డ్ టీచర్ తేజల కుమారుడు సాత్విక్ సమీన ల వివాహా వేడుకలు బుధవారం వెలికట్ట పరిధిలోని పవార్ కన్వెన్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఏ సీఎచ్ రాజారెడ్డి, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, బూరుగు సత్తయ్య గౌడ్, వలబోజు నర్సింహాచారి, నంగి కనుకయ్య, గూడెపు సుదర్శన్‌తో పాటుగా చేర్యాల ధూళ్మిట్ట, మద్దూరు, కొమురవెల్లి నాలుగు మండలాల సీపీఐ నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకుడు కాటం సంజీవయ్య, తేజ దంపతుల కుమారుడు సాత్విక్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. చేర్యాల సిద్దిపేట ప్రధాన రహదారిపై వెలికట్ట గ్రామంలోని పవార్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వేడుకకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై నూతన వధూవరులు సాత్విక్, సమీనలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్, చేర్యాల మండల అధ్యక్షుడు మంజ మల్లేశం, మద్దూరు మండల అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** యువత ఆటల వైపు దృష్టి సాధించినట్లయితే శారీరక. మానసికంగా డెవలప్మెంట్ అవుతారని మండల యువతకు పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ సూచించారు. పాపన్నపేటలోని ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ స్థానిక నాయకులతో కలిసి వారు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. మండల కేంద్రం లోని సుధా ట్రేడర్స్ భారతి సిమెంట్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహించగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 24 జట్లు పాల్గొన్నాయి. యువత కేరింతలు, క్రీడాభిమానుల సందడి మధ్య క్రీడా ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ క్రీడలు మూడు రోజుల పాటు జరగనునట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయా పార్టీల గ్రామ, మండల నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికా దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్బంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి ఆద్వర్యంలో బుదవారం సంగారెడ్డిలోని బాల సదన్‌లో బాలికల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ బి. సౌజన్య మాట్లాడుతూ సమాజంలో బాలికలకు సమాన హక్కులు ,సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాద్యత అని పేర్కొన్నారు. బాలికలు, విద్య ,ఆరోగ్యం, భద్రత ,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ భవిష్యతును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బాలికల హక్కుల పరిరక్షణ వారి అభివృద్ధి ,సంక్షేమం ,కోసం ప్రభుత్వం న్యాయ వ్యవస్థ సంబందిత శాఖలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాలికలకు బాలల హక్కులు, విద్యాహక్కు, బాల్యవివాహాల నిషేదం, బాలలపై లైగింక నేరాల నిరోదక చట్టం (POCSO Act) బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల అక్రమ రవాణా నివారణ ,బాలల రక్షణకు సంబందించిన చట్టాల గురించి వివరించారు. బాలికలపై ఏలాంటి వేదింపులు వివక్ష ,అన్యాయం జరిగినా మౌనంగా ఉండకుండా నమ్మకమైన పెద్దలు సంబందిత అదికారులు ,చట్టపరమైన సహాయ సంస్థలను సంప్రదించాలని సూచించారు.



బాలికలు తమ వ్యక్తి గత బద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని మంచి స్పర్శ చెడు స్పర్స మద్య తేడాను గుర్తించాలని అసౌకర్యం కలిగించే పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే బాద్యత గలవ్యక్తులకు తెలియజేయాలని వివరించారు. ఆన్‌లైన్ లో ఆపరచిత వ్యక్తి గత వివరాలు పంచుకోవడం సైబర్ వేదింపులకు గురికావడం వంటి ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాలికల సంక్షేమం రక్షణ, పునరావాసానికి సంబందించిన చట్టపరమైన అంశాలను వివరిస్తూ బాలికలు , తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసి వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. బాలల పట్ల ఏలాంటి వివక్ష చూపకుండా వారి గౌరవాన్ని కాపాడుతూ వారికి సురక్షతమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వార అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని న్యాయ సహాయం పొందడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంగా మారకూడదని పేర్కొన్నారు. అవసరమైన సందర్బాల్లో న్యాయసేవాదికార సంస్థను సంప్రదించి న్యాయ సలహా సహాయం పొందవచ్చని తెలిపారు. బాలల సమస్యల పరిష్కారంలో సంబందిత బాలల సంక్షేమ కమీటీలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ,ఇతర సంబందిత సంస్థల సేవలు కూడా కీలకమని వివరించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత సమానత్వం, సాదికారతకు ,ప్రాదాన్యత ఇవ్వాలని ఆమె పిలుపు నిచ్చారు. బాలికలు తమలోని ప్రతిభనను గుర్తించి లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుతో సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రొత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం తమ హక్కులను తెలుసుకునేలా చేయడం అన్యాయం జరిగినప్పుడు సహాయం పొందే మార్గాలను వివరించడం ,భద్రతపై చైతన్యం కల్పించడం ప్రదాన లక్ష్యాలుగా నిలిచాయి. జిల్లా న్యాయ సేవధికార సంస్థ సంగారెడ్డి, బాలికల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం ,సమాజంలోన బలహీన వర్గాలకు న్యాయ సేవలు అందించడంలో బాగంగా ఇటువంటి న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

# శ్రీ దేవి శరన్న నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**ప్రజాపక్షం/పాటన్‌చెరు :** శ్రీ దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుదవారం పటాన్చెరు పట్టణంలోని శ్రీ మహంకాళి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అద్యక్షులు మాజీ కార్పోరేటర్ సపాన్ దేవ్ పటాన్చెరు మాజీ కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రకాష్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మాణిక్ ప్రభు మల్లేష్, వినోద్ రెడ్డి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**- డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేశ్ డిమాండ్**

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** నగరంలోని డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేశ్ డిమాండ్ చేశారు. బిజేపి మేయర్, పాలకవర్గం బాధ్యతలు చేపట్టి 8 నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. చెత్త నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఉన్న ఓ ఆర్మీ జవాన్ తన కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేయడం, మహిళలు బతుకమ్మలలో నిరసన తెలపడం సమస్య తీవ్రతకు నిదర్శనమన్నారు. గతంలో ప్రకటించిన రూ.50 కోట్ల కేటాయింపులు, బయోమైనింగ్ పనుల ప్రస్తుత పరిస్థితిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. పేరకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్దతుల్లో తొలగించి కొత్త చెత్త నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గడువుతో కూడిన కార్యచరణ ప్రణాళిక ప్రకటించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని రమేశ్ డిమాండ్ చేశారు.

# టీఎన్జీవోస్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి టీఎన్జీవోస్ సంగారెడ్డి పట్టణ సంఘం నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. జేఏసి చైర్మన్ మహామ్మద్ జవిద్ అలీ, టీఎన్జీవోస్ కార్యదర్శి వేల్పూరు రవి అద్యక్షతన నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమానికి టీఎన్జీవోస్ అసోసియేట్ అద్యక్షులు వెంకట్‌రెడ్డి, ఎన్నికల అధికారిగా వ్యవహరిచారు. సంగారెడ్డి పట్టణ టీఎన్జీవోస్ సంఘం అద్యక్షులుగ యాదవరెడ్డి, కార్యదర్శి గా వెంకటేష్, అసోసియేట్ అద్యక్షులుగా రమేష్ కోశాధికారిగా హైమద్ ఖాన్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా రాజు ,సుజాత, నాగమణి, ప్రదీప్, జాయింటు సెక్రటరీగా గోపాల్, పర్వీన్ బేగం, అజాం ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రావాణి ఎన్నికయ్యారు. సంఘం సభ్యులుగా వసీమ హైమద్, కిరణ్ యాదయ్య, లావణ్య లతా ఫజిల్ హైమద్, అజయ్ ముపవర్, ఇమ్రాన్‌ఖన్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఉద్యోగుల



హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేయడం నూతన కార్యవర్గం ప్రదాన లక్ష్యాలని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తమపై నమ్మకంతో బాద్యతలు, అప్పగించిన నాయకులకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం అబివృద్ధికి అంకితబావం పనిచేస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ద్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అద్యక్షులు కసిని శ్రీకాంత్, కోశాదికారి శ్రీనివాస్, కృష్ణ , సుదామణి, నాగేశ్వరరావు, మల్లికార్జున్, రషీద్, షరీప్, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయానికి పోటేత్తిన భక్తజనం

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా భవానీ దేవి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో పోటేత్తారు. ఆలయ ప్రాంగణమంతా జై భవానీ జై జై భవానీ నామస్మరణతో మారుమోగింది. గరుడ వాహనంపై అమ్మవారు పసుపు రంగు పట్టు చీరను ధరించి విశేషంగా వైష్ణవీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దివ్య దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై శోభాయమానంగా కొలువుదీరిన జగన్మాతను దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి దుర్గా భవానీ దేవిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. పూజల అనంతరం వేద పండితులు న్యాయమూర్తికి వేదాశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఆయిల్ పామ్ పంట కోతపై రన్ కార్యక్రమం



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** రాయికోడ్ ,మొగుడంపల్లి నల్కల్ ,నారాయణఖేడ్ మండలాలల్లో ఆయిల్ పామ్ పంట కోతపై రన్ కార్యక్రమం నిర్వహించారు.బుదవారం జిల్లా ఉద్యాన ,పట్టు పరిశ్రమ అధికారి పి సోమేశ్వరావు, ఆద్వర్యంలో రాయికోడ్ మెగుడం పల్లి నల్కల్ ,నారయణ్ ఖేడ్ మండలాల్లో ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతుల క్షేత్రాలను సందర్శించి ఆయిల్ పామ్ పంట కోతపై రన్ కార్యక్రమానిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల పోలాల్లో ఆయిల్ పామ్ ఫ్రూట్‌బంచెస్ కోత చేపట్టారు. పంట కోత హార్వేస్టింగ్ పద్దతులు గెలల సేకరణ లోడింగ్ రవాణా ప్రక్రియలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ గెలలను సరైన పద్దతిలో కోయడం కోత అనంతరం వాటిని సకాలంలో పరిశ్రమకు రవాణా చేయడం ద్వారా నాణ్యతను కాపాడుకోవడంతో పాటు రైతులు మెరుగైన ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ డ్రై రన్‌కార్యక్రమంలో భాగంగా సుమారు 35 ఎకరాల్లో పంట కోత చేపట్టి దాదాపు 10 టన్నుల ఆయిల్ పామ్ ఫ్రూట్ బంచులను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి పి.సోమశ్వరరావు ,గోద్రేజ్ ఆగ్రో వేట్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ వేగుంట అసిస్టెంట్ మేనేజర్, ఈశ్వర్ రెడ్డి, క్లస్టర్ లెవెల్ మేనేజర్ కొండలరావు ,ఆయిల్‌ఫామ్ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారా ఆయిల్ పామ్ రైతులకు శాస్త్రీయ పద్దతుల్లో పంట కోత గెలల సేకరణ రవాణాపై అవగాహన కల్పించడం పంట కోతలో నష్టాలను తగ్గించడం సమర్థవంతమైన హార్వేస్టింగ్ విదానాలను ప్రోత్సహించచడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# చిన్నారి మెడలో బంగారు హనుమాన్ లాకెట్ చోరీని ఛేదించిన పోలీసులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి పట్టణంలో చిన్నారి మెడలోని బంగారు హనుమాన్ లాకెట్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి దొంగతనానికి పాల్పడిన నాచారం నివాసి మంజు కవిత (భర్త శ్రీధర్)ను గుర్తించి పట్టుకున్నట్లు పట్టణ సీఐ సీహెచ్ శ్రీనివాస్ వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి పట్టణంలోని మైసమ్మ కాలనీకి చెందిన జరుపుల బాలాజీ ఈ నెల 11వ తేదీ సాయంత్రం తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కాసం ఫ్యాషన్ మాల్‌కు షాపింగ్ నిమిత్తం వెళ్లారు. షాపింగ్ ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత, మరుసటి రోజు ఉదయం తన చిన్నారి మెడలో ఉండాల్సిన బంగారు హనుమాన్ లాకెట్ కనిపించకపోవడాన్ని గమనించారు. చిన్నారి మెడపై గోళ్లతో గీరినట్లుగా గుర్తులు ఉండటంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు



ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాసం ఫ్యాషన్ మాల్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, లాకెట్ చోరీకి సంబంధించిన వివరాలను సేకరించారు. సీసీటీవీ ఆధారంగా నాచారానికి చెందిన మంజు కవితను గుర్తించి పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో చిన్నారి మెడలోని బంగారు హనుమాన్ లాకెట్‌ను దొంగిలించినట్లు నిందితురాలు అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ కేసులో తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని సీఐ పేర్కొన్నారు. పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి షాపింగ్ మాల్స్, మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులు చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఐ సీహెచ్ శ్రీనివాస్ సూచించారు. చిన్నపిల్లలకు బంగారు ఆభరణాలు ధరింపజేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా దొంగతనం జరిగినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గీతరాథోడ్,పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సత్కారం

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** కరీంనగర్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఇంజనీర్ కోల అన్నారెడ్డి 1961 ఓట్లు సాధించి మొత్తం 17 మంది అభ్యర్థుల్లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సాధించిన విజయాన్ని పురస్కరించుకొని శ్రీపురం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమాజ సేవ, సేవా భావం కలిగిన ఇంజనీర్ కోల అన్నారెడ్డి భవిష్యత్‌లో ప్రజలకు మరిన్ని ఉత్తమమైన సేవలు అందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డా.బంక మల్లేశ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంక శ్రీలక్ష్మి, చీపరిశెట్టి సత్యనారాయణ, నల్ల రాజయ్య, సతీష్, పిస్క లక్ష్మి నారాయణ, పిట్టల శ్రీనివాస్, చావ నాగేశ్వరరావు, మద్ది నారాయణ తదితరులు పాల్గొన్నారు.